నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com
17 వ
కాకినాడ జిల్లా | తూర్పుగోదావరి జిల్లా
కోనసీమ జిల్లా | అల్లూరి సీతారామరాజు జిల్లా

సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో
స్థానికంగా నేడు మే 13 సెలవు

-సోమవారం ప్రతి ఒక్కరూ ఓటు వేసేందుకు కదలిరండి

-ఓటు హక్కు వెయ్యడం మీ సామాజిక బాధ్యత - కలెక్టర్ మాధవీలత

రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ : సార్వత్రిక ఎన్నికలు 2024 నేపద్యంలో ఎలక్షన్ కమిషన్ వారి ఆదేశాల మేరకు తూర్పు గోదావరి జిల్లాలో ఎన్నికల తేదీ రోజున మే 13 సోమవారం రాజమండ్రీ పార్లమెంటరీ నియోజకవర్గంలోని అన్ని కార్యాలయాలకు స్థానికంగా సెలవును ప్రకటిస్తూ జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా కె. మాధవీలత ఉత్తర్వులు జారీచేశారు. ఇందులో జిల్లా ఖజానా మరియు ఉప ఖజానా వారి కార్యాలయాలు, అత్యవసర సేవల విభాగాలు మినహాయించబడతాయని ఆ ఉత్తర్వుల్లో పేర్కొనడం జరిగింది. ప్రతి ఒక్క ఓటరు పోలింగు కేంద్రానికి వొచ్చి ఓటు హక్కును వినియోగించుకునేందుకు శెలవు దినం ప్రకటించడం జరిగిందన్నారు.

ఓటు..నీ భవిష్యత్తు..!

- ప్రతిఒక్కరూ ఓటుహక్కు వినియోగించుకోవాలి
- ఓటింగ్ శాతం పెంచేందుకు విస్తృత ప్రచారం నిర్వహించిన ఎన్నికల సంఘం
- ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో 60 లక్షల మంది ఓటర్లు
- పోలింగ్‌కు సంబంధించిన ఏర్పాట్లు పూర్తి
- ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 6 గంటలవరకు పోలింగ్
- ఎన్నికల సామాగ్రి పంపిణీ..పంపిణీ కేంద్రాలు తనిఖీ చేసిన ఎన్నికల అధికారులు
- సమస్యాత్మక ప్రాంతాల్లో గట్టి నిఘా

ఉమ్మడిగోదావరిజిల్లాల సూర్యబ్యూరో : నేడే ఎన్నికల పండుగ. అసెంబ్లీ, పార్లమెంట్ నియోజకవర్గాలకు సంబంధించి రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికలు జరుగనున్నాయి. ఓటుహక్కు ఉన్న ప్రతిఒక్కరూతమఓటుహక్కును తప్పనిసరిగా వినియోగించు కోవాల్సిందిగా ఎన్నికల సంఘంతోపాటు పలువురు సెలిబ్రిటీలు, స్వచ్ఛందసంస్థలువిస్తృతప్రచారం నిర్వహించాయి .పట్టణ ప్రాంతాలతో పోలిస్తే గ్రామీణ ప్రాంతాల్లో పోలింగ్ శాతంఎక్కువగాఉంటుండటంగమనార్హం. చదువు కున్నవారిలో చాలామంది ఓటుకు దూరంగా ఉంటుండటం పట్ల పలువురు విస్మయం వ్యక్తం చేశారు. ఐదేళ్ళ కొకసారి వచ్చే ఎన్నికలలో ఎటువంటి నిర్లక్ష్యం పనికిరాదని, ఓటు వేసేముందు విజ్ఞతతో ఆలోచించాలని, మన భవిష్యత్తుకు బంగారుబాట వేసే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకునే మంచి అవకాశమని, ఎటువంటి ప్రలోభాలకు గురికాకుండా, ఒకటికి రెండుసార్లు ఆలోచించి మన ఓటుహక్కును వినియోగించుకోవాలని,ఓటుహక్కు వినియోగించు కోవడంలో ఎటువంటి అలసత్వం పనికిరాదని, ప్రతిఒక్కరూ కూడా తమ ఓటుహక్కును వినియోగించుకోవాలంటూ పలువురు సెలిబ్రిటీలు పదే పదే విజ్ఞప్తి చేశారు.

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో 60 లక్షలమంది ఓటర్లు ..ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో 60 లక్షలమంది ఓటర్లు ఉన్నారు. పోలింగ్‌కు సంబంధించిన ఏర్పాట్లు అధికారులు పూర్తి చేశారు. పోలింగ్ సిబ్బంది పోలింగ్ కేంద్రాలకు చేరుకున్నారు. ఆయా నియోజకవర్గ స్థాయిలో జరుగుతున్న డిస్ట్రిబ్యూషన్ సెంటర్లో ఈవీఎంలు ఇతర పోలింగ్ సామాగ్రి పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా ఎన్నికల అధికారులు పరిశీలించారు. ఈవీఎం, సిబ్బంది తరలింపు కొసం సిద్ధం చేసిన బస్సులు, రూట్ మ్యాప్, భోజనం ఇతర వసతుల ఏర్పాట్లను ఆయా నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ సమయంలో ఎటువంటి పొరపాట్లు తలెత్తకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజాస్వామ్య పరిపుష్టికి ఓటే ఆయుధమని, మే 13న ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ఓటు హక్కు కలిగిన ప్రతి పౌరుడు భాగస్వామ్యం కావాలని కోరారు. సార్వత్రిక ఎన్నికలకు సంబంధించిన ఈవీఎంలు, వివి ప్యాడ్లు, ఇతర ఎన్నికల సామాగ్రి ఎన్నికలు నిర్వహించే అధికారులకు సిబ్బందికి అందజేసారు. కాకినాడ జిల్లా పరిధిలో ఈ పంపిణీ కార్యక్రమంలో ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు గుద్దటి రామమోహనరావు, కార్యదర్శి పేపకాయల కృష్ణ దగ్గరుండి ఎంప్లాయిస్ అందరికీ సక్రమంగా అందేలా పర్యవేక్షించారు. ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 6 గంటలవరకు పోలింగ్..ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 6 గంటలవరకు పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు తమ ఓటుహక్కును వినియోగించుకోవచ్చు. సాయంత్రం 6 దాటినా..అప్పటికి లైనులో ఉన్నవారందరూ ఓటుహక్కు వినియోగించుకోవచ్చు.

సమస్యాత్మక ప్రాంతాల్లో గట్టి నిఘా..సాధారణ ఎన్నికల పోలింగ్ ప్రక్రియను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. అదేవిధంగా పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేశారు. పోలింగ్ ప్రక్రియను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పోలింగ్ సిబ్బందికి సమగ్రంగా శిక్షణ ఇచ్చారు. ఎటువంటి తొట్రుపాటుకు లోను కాకుండా సమర్థవంతంగా పోలింగ్ ప్రక్రియను నిర్వహించాలని అధికారులు పోలింగ్ సిబ్బందికి సూచించారు. ఎటువంటి సమస్య తలెత్తినా సంబంధింత సెక్టార్, రిటర్నింగ్ అధికారులకు వెంటనే సమాచారం అందించాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో ఓటింగ్ ప్రక్రియకు అనువుగా అన్ని ఏర్పాట్లు చేసారు. సిబ్బందికి అవసరమైన భోజనం, తాగునీరు, ఇతర సదుపాయాలు కల్పించారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో ఎటువంటి సంఘటనలు చోటు చేసుకోకుండా సీఆర్పీఎఫ్ బలగాలతో కట్టుదిట్టమైన భద్రత కల్పించారు.

ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి..

-రిటర్నింగ్ అధికారి ఏ. చైత్రవర్షణి

రాజానగరం, మేజర్ న్యూస్ : సార్వత్రిక ఎన్నికలు -2024 లో భాగంగా రాజానగరం అసెంబ్లీ నియోజకవర్గంలోని ఓటర్లు మే 13 వ తేదీన నిర్వహించే పోలింగ్ రోజున తమ అమూల్యమైన ఓటు హక్కునువినియోగించుకోవాలని రాజానగరం అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి ఏ. చైత్రవర్షిణి అన్నారు. ఆధివారం స్థానిక ఇంజినీరింగ్ వర్కషాపు నన్నయ్య యూనివర్శిటీ, వెలుగుబందలో ఏర్పాటు చేసిన పోలింగ్ సామాగ్రి పంపిణి కార్యక్రమాన్ని నిర్వహించి ఎన్నికల విధులు నిర్వహించే అధికారులకు సిబ్బందిని బస్సుల్లో వారి విధులు నిర్వహించే పోలింగ్ కేంద్రాలకు పంపించారు. ఈ సందర్భంగా ఆర్వో చైత్రవర్షిణి మాట్లాడుతూ రాజానగరం అసెంబ్లీ నియోజకవ ర్గంలో 137 లోకేషన్లలో 216 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొ న్నారు. ఈ పోలింగ్ కేంద్రాల్లో 2,16,491 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించు కోనున్నారని పేర్కొన్నారు. నియోజకవర్గంలో 20 రూట్ అధి కారులు 20 సెక్టార్ల అధికారులు నియమించడం జరిగిందన్నారు. 235 మంది పి ఓలు, 228 మం ది ఎ పి ఓ లు, 911 మంది ఇ తర సిబ్బందిని నియమించామని, పోలింగ్ స్టేషన్ పరిధిలో ఎటువంటి అవాంఛనీయ సంఘ టనలకు తావు లేకుండా వెబ్ కాస్టింగ్ పోలీస్ బందోబస్తు ప క్కా ప్రణాళికతో సిద్ధం చేయ డం జరిగిందని పేర్కొన్నారు. అదేవిధంగా 55 మంది సూక్ష్మ పరిశీలకులు, పోలీసు సిబ్బంది విధులు నిర్వహిస్తారని, 216 పోలింగ్ కేంద్రాల్లో వెబ్ క్యాస్టింగ్ ఏర్పాటుచేయడం జరిగిందని పేర్కొన్నారు

అందరూ ఓటేస్తేనే.. వైసిపి ఓటమి సాధ్యం

కాకినాడ, మేజర్ న్యూస్ : ఈనెల 13న ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకుని, కాకినాడ రూరల్‌లో 95% పోలింగ్ నమోదు చేయాలని కాకినాడ రూరల్ జనసేనా, టిడిపి, బిజెపి కూటమి అభ్యర్థి పంతం వెంకటేశ్వరరావు (నానాజీ) అన్నారు. శనివారం కాకినాడ రూరల్ గంగరాజునగర్ జనసేన కార్యాలయంలో ఆయన మాట్లాడారు. ఓటు వేయకపోతే ప్రభుత్వాన్ని, ప్రజాప్రతినిధులను ప్రశ్నించే అధికారాన్ని కోల్పోతామన్నారు. ఎండ ఎక్కువగా ఉందనో...వర్షం పడుతుందనో ఇంట్లోనే కూర్చోకుండా బాధ్యత కలిగిన పౌరునిగా ప్రతిఒక్కరూ ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రతిఒక్కరు ఓటు హక్కును వినియోగించుకుని మార్పుకు నాంది పలకాలన్నారు. మంచి వ్యక్తులు అధికారంలోకి వస్తే జీవితాలు బాగుపడతాయని, చెడ్డ వ్యక్తుల ద్వారా జీవితాలు నాశనం అవుతాయాన్నారు. ఓటుతోనే ఐదేళ్ల వైసిపి అరాచక పాలనకు ముగింపు పలకాలని, కూటమి ప్రభుత్వాన్ని కోరుకునేవారంతా గాజు గ్లాసుపై ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు.

పెద్దాపురం మహారాణి కళాశాలలో ఎన్నికల సామాగ్రి పంపిణి

- పర్యవేక్షించిన ఆర్వో సీతారామారావు

పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ : 2024 సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి పెద్దాపురం నియోజకవర్గానికి సంబంధించి 201 పోలింగ్ కేంద్రాలకు పోలింగ్ కు సంబంధించి ఆర్వో సీతారామారావు ఆధ్వర్యంలో మహారాణి కళాశాలలో ఆదివారం ఎన్నికల సిబ్బందికి ఎన్నికల సామాగ్రి పంపిణి ఎన్నికల అధికారులు సిబ్బందికి అందజేశారు. ఇవిఎంలు, వివి ప్యాట్స్ తదితర పోలింగ్ సామాగ్రిని కేటాయించడంతో పోలింగ్ సామాగ్రిని తీసుకుని సిబ్బంది వారికి కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు ఎన్నికల సంఘం ఏర్పాటు చేసిన వాహనాల ద్వారా తరలివెళ్లారు. ఆర్వో సీతారామారావు తెలుపుతూ ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఎన్నికలకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని ఆయన తెలిపారు. సుమారు 1800 మంది ఎన్నికల సిబ్బంది ఎన్నికల విధులలో పాల్గొన్నట్లు ఆర్వో తెలిపారు.

ఆకట్టుకున్న మోడల్ పోలింగ్ కేంద్రం

పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ : కాకినాడ జిల్లా పెద్దాపురం నియోజకవర్గంలో ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్, ఆర్వోజె.సీతారామారావుసూచనలతో ఓటర్లు ఆహ్లాదకరమైన వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకునేలా పెద్దాపురం పట్టణంలో స్థానిక గోలి చినకొండయ్య మున్సిపల్ స్కూల్ నందు 47 నెంబరు పోలింగ్ కేంద్రాన్ని పెద్దాపురం మున్సిపల్ కమీషనర్ కె.వి.పద్మావతి పర్యవేక్షణలో మున్సిపల్ అధికారులు ఆధ్వర్యంలో సుందరంగా సిద్ధం చేశారు. ఈ పోలింగ్ కేంద్రం పండగను తలపించే విధంగా ఆకర్షణీయమైన ముఖద్వారం, మామిడి తోరణాలతో అలంకరించిన ద్వారబంధాలు, ఓటర్లకు ఆహ్వానం తెలిపేందుకు ఏర్పాటుచేసిన ఆకుపచ్చ తివాచిలు ఓటర్లను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ పోలింగ్ కేంద్రంలో పురుషులు 648, మహిళలు 650 మొత్తం 1298 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకు కొనున్నారు.

వెంకన్న దర్శనానికి వస్తూ ప్రమాదవశాత్తు గోదావరిలో మునిగి ముగ్గురు మృతి

ఆత్రేయపురం, మేజర్ న్యూస్ : ఆలమూరు మండలం చిలకల పాడుకు చెందిన పాలూరి సత్య అనంతలక్ష్మి (40), మడికి కి చెందినకప్పిరెడ్డిఏసమ్మ (60),కర్రీ నంనీత(16)లుశనివారం తెల్లవారు జామున మడికి వద్దనుండి వాడపల్లి వెంకటేశ్వర స్వామివారి ఆలయానికి సేవ చేసుకునేందుకు బడుగువాని లంక నుండి బయలుదేరిగోదావరిదాటుచుండగా ప్రమాదవశాత్తు వాడపల్లి లంక సమీపంలో మునిగిపోయారు. ప్రతి శనివారం స్వామివారి ఆలయంలో సేవ చేసేందుకు వస్తూ ఉంటారు. ఈ క్రమంలో శనివారం కూడా గోదావరి పాటిరేవు మీదుగా వస్తూ ఉండగా ఊబిలో చిక్కుకుపోయి ఈ ప్రమాదం జరిగింది. కుటుంబ సభ్యులు ఎంతకీ రాకపోవడంతో వాడపల్లి ఆలయానికి వచ్చి ఎంక్వైరీ చేశారు. రాలేదని చెప్పడంతో ఒక్కసారిగా భయభ్రాంతులకు గురై గోదావరి పరిసరాలు గాలించారు. మెర్లపాలెం వద్ద మృతదేహాలు గోదావరిలో తేలాయి. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఎస్.శ్రీనివాసు తెలిపారు.

వెంకన్న సన్నిధిలో రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలు పురందేశ్వరి

ఆత్రేయపురం, మేజర్ న్యూస్ : కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వర స్వామివారిని ఆదివారం రాష్ట్ర బిజెపి అధ్యక్షు రాలు దగ్గుపాటి పురందేశ్వరి వెంకటే శ్వరరావు దంపతులు దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరికి ఆలయ అర్చక బృందం స్వామి చరిత్ర గురించి వివరించి స్వామివారి చిత్రపటం అందించారు.

చీరలు పంపిణీలపై కేసు నమోదు

ఆత్రేయపురం, మేజర్ న్యూస్ : మండలంలోని ర్యాలీ గ్రామంలో ఓటర్లను ప్రలోభాలకు గురిచేయడానికి చీరలు పంచుతున్నారనే సమాచారం సోషల్ మీడియాలో హల్చల్ చేయడంతో వైఎస్ఆర్సిపి పార్టీకి చెందిన మెర్ల సత్తిబాబు, గాజుల సత్తిబాబు, ఈలి శ్రీరామ్మూర్తి అనే వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రీనివాసు తెలిపారు.

ఓటర్లు స్వేచ్ఛగా నిర్భయంగా ఓటు వేసేందుకు ప్రజాస్వామ్య పండుగకు సర్వం సిద్ధం

-రాజమండ్రి రూరల్ పోలింగ్ సామాగ్రి పంపిణీ ప్రారంభం

-పంపిణీను పరిశీలించిన సాధారణ పరిశీలకులు బాల సుబ్రహ్మణ్యం

-జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ కే.మాధవీలత

రాజమహేంద్రవరం రూరల్,మేజర్న్యూస్:ఓటర్లుస్వేచ్ఛగా నిర్భయంగా ఓటు వేసేందుకు ప్రజాస్వామ్య పండుగకు సర్వం సిద్ధం చేసా మని జిల్లా కలెక్టర్, కే మాధవీ లత అన్నారు. ఆదివారం న్యాక్ విద్యార్థుల వసతి భవనంలో రాజమండ్రి రూరల్ నియోజక ఈవీఎంలు, ఇతర పోలింగ్ సామాగ్రి డిస్ట్రి బ్యూషన్ ను మాధవీలత పరిశీలించారు. ఈ సందర్భంగా మాధవీలత మాట్లాడుతూ ఏడు నియోజక వర్గాల పరిధిలో 1577 పోలింగ్ స్టేషన్ ఏర్పాటు చేయడం జరి గిందన్నారు. మొత్తం జిల్లాలో 16 లక్షల 23 వేల ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించు కో నున్నట్లు తెలిపారు.ఈరోజు సాయంత్రం 3 గంటల లోపుగా లోపుగా ఈవీఎంసీ డిస్ట్రిబ్యూ షన్ పూర్తిచేయడం, ఆయా పో లింగు కేంద్రాలకు తరలించడం జరుగుతోన్దన్నారు. ఎండ తీవ్ర త ఎక్కువగా ఉన్నందున పో లింగ్ కేంద్రాల వద్ద త్రాగునీరు, మెడికల్ క్యాంప్ ఏర్పాటు చే యడం జరిగిందన్నారు. సమ స్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద భారీగా బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పో లింగ్ కేంద్రాల వద్ద మైక్రో అబ్జ ర్వర్సు, వెబ్ కాస్టింగ్, కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు.ఎటువంటిఅవాంఛ నీయ సంఘటనలు జరగకుండా పగడ్బందీగా ఏర్పాటు చేశామన్నారు.ముందుగా ఉదయం 6 గంటలకు మాక్ పోలింగ్ జరుగుతుందనీ తెలి పారు. ఉ.5.30 కి సిబ్బంది అం దరూ పొలింగ్ కేంద్రాలలో విధు లకు హాజరై పిడి ఎమ్ ఎస్ యా ప్ లో వివరాలు నమోదు చె య్యాలని స్పష్టం చేశారు. ఉద యం ఏడు గంటల నుండి సా యంత్రం 6 గంటల వరకు పో లింగ్ నిర్వహించడం జరుగు తుందన్నారు. మైక్రో అబ్జర్వర్స్ టీమ్స్ కు ఎక్కడైనా పోలింగ్ కేంద్రాల వద్ద ఈవీఎమ్స్ పని చేయకపోతే వాటి స్థానంలో మరొక యూనిట్ ఏర్పాటు చేసేలా అదనంగా రెండు ఈవీ ఎమ్స్ ఇవ్వడం జరిగిందన్నా రు. జిల్లాలో పోలింగ్ కేంద్రాల వద్ద ఎటువంటి సమస్య వచ్చిన 15నిమిషాల్లో సిబ్బందిఅక్కడికి చేరుకుని సమస్యను పరిష్కరించే విధంగా సిబ్బం దిని ఏర్పాటు చేశామన్నారు. జిల్లాలో బెల్ ఇంజనీర్ల 21 మంది రావడం జరిగిందనీ, ముగ్గురేసి చొప్పున నియోజక వర్గా లకు కేటాయించినట్లు తెలిపారు. రాజమండ్రి రూరల్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి ఎన్. తేజ్ భరత్ మాట్లాడుతూ రాజమండ్రి రూరల్ నియోజకవ ర్గంలో 121 లోకేషన్లలో 267 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొ న్నారు. ఈ పోలింగ్ కేంద్రాల్లో 2,72,826 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించు కోనున్నారని పేర్కొన్నారు. ని యోజకవర్గంలో 27 రూట్ అధి కారులు 27 సెక్టార్ల అధికారులు నియమించడం జరిగిందన్నారు.

292 మంది పిఓ,297 మంది ఎపిఓలు, 1135 మందిఇతర సిబ్బందిని నియమించామని,పోలింగ్ స్టేషన్‌పరిధిలో ఎటువంటి అవాంఛనీయ సంఘ టనలకు తావు లేకుండా వెబ్ కాస్టింగ్ పోలీస్ బందోబస్తు పక్కాప్రణాళికతోసిద్ధంచేయడంజరిగిందనిపేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో ట్రైనీ ఎస్డిటి పి సువర్ణ , పాల్గొన్నారు.

చెరగని సిరా ఇతరులకు అందుబాటులో ఉంటుందనేది తప్పుడు ప్రచారం

- ఇతర సిరా ద్వారా ఓటర్ల వేళ్ళపై మార్కు చేస్తే కఠిన చర్యలు

- కాకినాడ ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ జె.నివాస్ హెచ్చరిక

కాకినాడ, మేజర్ న్యూస్ : చెరగని సిరా ద్వారా ఓటర్ల వేళ్ళపై వారి ఇంటి వద్దే మార్కు చేస్తూ ఓటు హక్కును విని యోగించుకోకుండా చూడాలనే కుట్ర జిల్లాలో జరుగుతున్నది అంటూ సోషల్ మీడియాలో అవుతున్న దుష్ప్రచారాన్ని జిల్లా ఎన్నికల అధికారి జె.నివాస్ ఖండించారు. చెరగని సిరా ప్రభుత్వం మాత్రమే తయారు చేస్తుందని, ఈ సిరా భారత ఎన్నికల సంఘం వద్ద మాత్రమే అందుబాటులో ఉంటుందని, మరెవరికీ ఇది అందుబాటులో ఉండదని ఆయన స్పష్టం చేశారు. ఈ సిరా భారతీయ ఎన్నికల సంఘం వద్ద కాకుండా ఇతరులు ఎవరికైనా అందుబాటులో ఉంటుందనేది తప్పుడు ప్రచారం అన్నారు. ఎవరైనా ఇతర సిరాల ద్వారా చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే అటువంటివారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు.

మరిడమ్మ దేవస్థానం ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణి

పెద్దాపురం, మేజర్ న్యూస్ : పెద్దాపురం పట్టణంలో వేంచేసియున్న శ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారి దేవస్థానం నందు వేసవి దృష్ట్యా ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున భక్తుల సౌకర్యార్థం దేవస్థాన అసిస్టెంట్ కమీషనర్ సిహెచ్.రామ మోహనరావు ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వేదపండితులు ఐ.వి.ప్రసాదశర్మ, ఎన్.వి.శాస్త్రి, ఎన్.వి.శేఖర్, ఆసాదులు రాయ రామచంద్రప్రసాద్ (నాని), రాయ విజయ్‌కుమార్, సిబ్బంది కె.వి.డి.ప్రసాద్, వరహాలు, క్రాంతివీర్, లోవ, శివ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల విధులపై పెద్దాపురం డిఎస్‌పి దిశా నిర్దేశం

పెద్దాపురం, మేజర్ న్యూస్ : పెద్దాపురం నియోజకవర్గంలోని ఎన్నికల విధుల పట్ల పెద్దాపురం డిఎస్‌పి కె.లతాకుమారి ఆదివారం పోలీస్ సిబ్బందికి దిశా నిర్దేశం చేశారు. పెద్దాపురం మహారాణి కళాశాలలో రిటర్నింగ్ అధికారి జె.సీతారామారావు ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బందికి ఆమె ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె తెలుపుతూ పోలీస్ సిబ్బంది విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐలు సురేష్, రవికుమార్, ఎస్సైలు సురేష్, మౌనిక, ఎఎస్సైలు వి.వి.రమణ, రత్నం, పలువురు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్నికల సామగ్రి పంపిణీ విజయవంతం

- రిటర్నింగ్ అధికారి ఎస్.ప్రశాంత్ కుమార్

రంపచోడవరం, మేజర్ న్యూస్ : ఈ నెల 13న జరగనున్న సాధారణ ఎన్నికలకు సంబంధించి ఎన్నికల సిబ్బందికి ఎన్నికల సామాగ్రిని విజయవంతంగా పంపిణి చేయడం జరిగిందని రంపచోడవరం అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, సబ్ కలెక్టర్ యస్.ప్రశాంత్ కుమార్ పేర్కొన్నారు. ఆదివారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కాలేజీలో సార్వత్రిక ఎన్నికలకు సంబంధించిన ఈవీఎంలు, వివి ప్యాడ్లు, ఇతర ఎన్నికల సామాగ్రి ఎన్నికలు నిర్వహించే అధికారులకు సిబ్బందికి అందజేసారు. వాటిని సంబంధిత పోలింగ్ కేంద్రాలకు తరలించడానికి 73 రూట్లుగా విభజించి 59 సెక్టార్ అధికారులు ద్వారా తరలించడానికి 86 బస్సులను, 79 జీపులను వినియోగించడం జరిగిందని తెలిపారు. సుమారు మూడు వేల మంది పిఒ, ఎపిఒలను ఎన్నికల విధులకు నియమించడం జరిగిందని తెలిపారు. ముందుగా రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి సూరజ్ గనోరే, రిటర్నింగ్ అధికారి ప్రశాంత్ కుమార్, అడిషనల్ ఎస్పీ జగదీష్ అడహల్లి , చింతూరు ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కావూరి చైతన్య ఎన్నికల సామాగ్రి అందజేసే కౌంటర్లను పర్యవేక్షించడం జరిగింది. ఈసందర్భంగా రిటర్నింగ్ అధికారి ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ రంపచోడవరం అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో 2లక్షల 77వేల 317 మంది ఓటర్లకు గాను 11 మండలాలలో 399 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని అదేవిధంగా మరో 500 మంది రెవిన్యూశాఖ అధికారులు, వివిధ శాఖలకు సంబంధించిన అధికారులను ఎన్నికల విధులు నిర్వహించేందుకు కేటాయించడం జరిగిందని ఆయన తెలిపారు. ఈవీఎంలు, వివి పాడ్లు ఎన్నికలు నిర్వహించు అధికారులకు, సిబ్బందికి ఎన్నికల సామాగ్రి అందజేయుటకు 23 కౌంటర్లు ఏర్పాటు చేయడం జరిగిందని, ఎన్నికల విధులకు వచ్చిన అధికారులకు సిబ్బందికి బ్రేక్ ఫాస్ట్, త్రాగునీరు భోజన సదుపాయం ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. అసెంబ్లీకి, పార్లమెంటుకు వేరువేరుగా వివి ప్యాడ్లు, ఈవీఎంలు ఎన్నికల సిబ్బందికి అందజేయడం జరిగిందని అదేవిధంగా అన్ని సెక్టార్లకు సంబంధించిన సెక్టార్ అధికారులకు రిజర్వు ఈవీఎంలు, వివి పాడ్లు అందజేయడం జరిగిందని ఆయన తెలిపారు. అన్ని పోలింగ్ కేంద్రాలలో మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయడం జరిగిందని, వైరామవరం మండలంలోని ఎగువ ప్రాంతంలో పాతకోట, బొడ్డగండి గుర్తేడు పోలింగ్ కేంద్రాలకు సంబంధించిన ఈవీఎంలు,వివి పాడ్లు గుర్తేడు నుండి ఎలిపాడ్ లో ఎన్నికలు అనంతరం రంపచోడవరం స్ట్రాంగ్ రూముకు తీసుకువచ్చేందుకు ఏర్పాట్లు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఎన్నికలు నిర్వహించు రోజున పిడియంయస్ యాప్ ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ యాప్ లో ఎన్నికలకు సంబంధించిన వివరాలని అప్లోడ్ చేయాలని సూచించారు. 399 పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్ట్ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రతి పోలింగ్ కేంద్రంలో ఎక్కడికి అక్కడ బిఎల్ఓ లను ఏర్పాటు చేయడం జరిగిందని, సమస్యలు ఎదురైతే వెంటనే సంబంధిత సెక్టర్ అధికారులకు తెలియజేయాలని ఎన్నికల అధికారులకు సిబ్బందికి సూచించారు. 399 పోలింగ్ కేంద్రాలలో ఎన్నికల రోజున ఉదయాన్నే మాక్ పోలింగ్ నిర్వహించాలని ఆదేశించారు. ఎన్నికలు సజావుగా నిర్వహించి ప్రశాంతంగా తిరిగి ఎన్నికల సామాగ్రి స్ట్రాంగ్ రూములో హ్యాండ్ ఓవర్ చేయాలని ఎన్నికల అధికారులకు, ఎన్నికల సిబ్బందికి ఆయన కోరారు. అదేవిధంగా ఎన్నికల విధులు నిర్వహించే అధికారులకు సిబ్బందికి ప్రత్యేక మెడికల్ క్యాంప్ డిస్ట్రిబ్యూషన్ సెంటర్లో ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసిల్దారులు ఎ.కృష్ణ జ్యోతి, చలపతిరావు, నజీముల్లా, నాగమణి, నాగరాజు, డివి సత్యనారాయణ, డిఎల్‌పిఓ రఘునందన్, ఎంపీడీవోలు హరికృష్ణ, వీర కిషోర్, డిప్యూటీ తాసిల్దారులు శివ, స్వామి, బి.రాజు, బాలాజీ, చైతన్య, ఎ.సత్యనారాయణ, శ్రీధర్, రవీంద్రబాబు, సరిత, వీరభద్రరావు తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో ప్రారంభం అయిన పోలింగు మెటీరియల్ పంపిణి

-జిల్లాలో 1577 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు.
-అన్ని పోలింగ్ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాం.
-రాజమండ్రి సిటీ నియోజక వర్గ డిస్ట్రిబ్యూషన్ ప్రక్రియ పరిశీలన
-జిల్లా ఎన్నికల అధికారి డా. మాధవీలత

రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ : సార్వత్రిక ఎన్నికలు – 2024 లో భాగంగా మే 13 వతేది పోలింగు నిర్వహణకు సంబంధించి పోలింగ్ కేంద్రాలకు పూర్తి స్థాయిలో ఎన్నికల యంత్రాంగాన్ని సమాయత్తం చేసి పోలింగ్ మెటీరియల్ అందజేసి వారికి కేటాయించిన కేంద్రాలకు పంపిస్తున్నామని కలెక్టర్,జిల్లా ఎన్నికల అధికారి డా కె. మాధవీలత అన్నారు. ఆదివారం స్థానిక ఎస్ కేవిటి డిగ్రీ కళాశాల లో రాజమండ్రి సిటీ అసెంబ్లి నియోజక వర్గం పోలింగు మెటీరియల్ పంపిణి ప్రక్రియ ను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాధవీలత మాట్లాడుతూ.. తూర్పుగోదావరి జిల్లాలో ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో 1577 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జిల్లాలో 16 లక్షల ఇరవై మూడు వేల మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకొనున్నారని కలెక్టర్ తెలిపారు. ప్రతి పోలింగ్ స్టేషన్లో మౌలిక సదుపాయాలు, వెబ్ కాస్టింగ్ సౌకర్యాలు కల్పించడం జరిగిందన్నారు. జిల్లాలో పోలింగ్ సిబ్బంది , భద్రత సిబ్బంది 15 వేల మందిని బృందాలుగా ఏర్పాటు చేసి ఆయా పోలింగ్ కేంద్రాలకు పోలింగ్ సామాగ్రిని రూట్ ప్రకారం బస్సుల్లో పంపిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు ప్రణాళికతో 151 యొక్క రూట్లు గా విభజించి సెక్టార్లు అధికారులను , పోలీసు అధికారులను నియమించి పర్యవేక్షణ జరుగుతుందన్నారు. పోలింగ్ ప్రక్రియలో భాగంగా పోలింగ్ సిబ్బంది, పోలింగ్ ఏజెంట్లు సజావుగా పారదర్శకంగా విధులు నిర్వహించడం జరుగు తుందన్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా పక్కా ప్రణాళికతో అన్ని పోలింగ్ కేంద్రాల్లోనూ నూరు శాతం వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పోలింగ్ కేంద్రాల బయట కూడా ఎటువంటి ప్రలోభాలకు ఓటర్లు గురి కాకుండా, అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా నిరంతర పరిరక్షణ కొరకు వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జిల్లాలో 375 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించడం జరిగిందని, ఈ కేంద్రాల్లో ప్రత్యేక నిఘా కొరకు మైక్రో అబ్జర్వర్లు, వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేయడం జరిగిందని, నిరంతర పోలీస్ ఫోర్స్ నిఘా ఉంటుందని పేర్కొన్నారు. ప్రతి ఓటర్ స్వేచ్ఛగా నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించు కునేందుకు అన్ని సౌకర్యాలను కల్పించడం జరిగిందని పేర్కొన్నారు. " పోల్ డే" అంటే హాలిడే కాదని (డెమోక్రసీ ఫెస్టివల్) ప్రజాస్వామ్య పండుగని ప్రతి ఒక్కరూ పోలింగ్ కేంద్రానికి వెళ్లి తమ ఓటు హక్కును వినియోగించు కున్నప్పుడే ప్రజాస్వామ్య పండుకు సార్థకత చేకూరుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. కావున ప్రతి ఓటరు మే 13 వ తేది పోలింగ్ కేంద్రానికి వెళ్లి తమ ఓటు హక్కును నియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. రాజమండ్రి సిటీ నియోజక వర్గ రిటర్నింగ్ అధికారి, దినేష్ కుమార్ రాజమండ్రి సిటీ నియోజకవర్గ పరిధిలో పరిధిలో 90 లొకేషన్ లో 237 పోలింగు కేంద్రాలలో 2,67,484మంది తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నట్లు తెలిపారు.1530మంది పోలింగ్ సిబ్బంది, 88 మంది మైక్రో అబ్జర్వర్స్, 3 సర్వైవల్ బృందాలు, పోలీసు సిబ్బంది విధుల్లో భాగస్వామ్యం అవ్వడం జరిగిందన్నారు. 20 మంది సెక్టార్ అధికారులు, 20 మంది రూట్ ల ద్వారా పోలింగు సామాగ్రిని తరలింపు ప్రక్రియ పర్యవేక్షణా కోసం ఆఫీసర్లను నియమించామన్నారు. 237 పోలింగు కేంద్రలలో వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఇందులో పీవో లు 259 మంది, ఏ పీవో లు 259 మంది, ఇతర పొలింగ్ సిబ్బంది 1012 మందిని నియమించడం జరిగిందన్నారు. నియోజక వర్గ పరిధిలో ఉన్న అన్ని పోలింగు కేంద్రాలకు పోలింగు మెటీరియల్ తరలించే ప్రక్రియ ప్రారంభం చేశామన్నారు. ఈ వీ ఎమ్ లు, కంట్రోల్ యూనిట్స్, బ్యాలెట్ యూనిట్స్ తరలింపు పకడ్బందీ చర్యలు తీసుకోవడం జరుగుతున్నట్లు, ఇప్పటికే ఆయా రూట్ మ్యాప్ అనుగుణంగావాటినీ సిటి నియోజక వర్గం కి చెందిన 90 లోకేషన్స్ కి పోలింగు మెటీరియల్, సిబ్బంది ని పంపుతున్నట్లు తెలిపారు.

ఆకట్టుకున్న మోడల్ పోలింగ్ కేంద్రం

సామర్లకోట,మేజర్ న్యూస్ : ఓటర్లు ఆహ్లాదకరమైన వాతావరణంలో ఓటు హక్కును వినియోగించు కునే విధంగా కాకినాడ జిల్లా సామర్లకోట పట్టణంలోని యార్లగడ్డ అక్కిరాజు మున్సిపల్ హైస్కూల్‌లో134 నెంబర్ పోలింగ్ కేంద్రాన్ని సామర్లకోట మున్సిపల్ అధికారులు సుందరంగా సిద్ధం చేశారు. ఈ కేంద్రాన్ని మున్సిపల్ కమిషనర్ జాస్తి రామారావు, తహసిల్దార్ ఏడిద శ్రీనివాస్ రిబ్బను కత్తిరించిఆదివారంసాయంత్రంప్రారంభించారు.పండగను తలపించే విధంగా ఆకారసనీయమైన ముఖాద్వారం, మామిడి తోరణాలతో అలంకరించిన ద్వారాబంధాలు, ఓటర్లకు ఆహ్వానం తెలిపేందుకు ఏర్పాటుచేసినఆకుపచ్చతివాచీలుఓటర్లకు ంతగానో ఆకట్టుకున్నాయి. అయితే ఈ పోలింగ్ కేంద్రంలో 661 మంది పురుషులు, 695 మంది మహిళలు వెరసి మొత్తం1,356మందిఓటర్లువారిఓటుహక్కు వినియోగిం చుకోనున్నారు.

నియోజకవర్గంలో 18 సమస్యాత్మక ప్రాంతాలు

సామర్లకోట, మేజర్ న్యూస్ : సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో పెద్దాపురం నియోజకవర్గంలో 18 సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి, అక్కడ ప్రత్యేక భద్రత ఏర్పాట్లు చేపట్టినట్లు రిటర్నింగ్ అధికారి సీతారామారావు డిఎస్పి లతాకుమారి తెలిపారు. పెద్దాపురం అర్బన్, సామర్లకోట అర్బన్ పెద్దాపురం రూరల్ పరిధిలో కాండ్రకోట, కట్టమూరు, గుడివాడ, ఉలిమేశ్వరం,మర్లవా ,తిరుపతి,తాడిపర్తి, దివిలి, పులిమేరు, చిన్నబ్రహ్మదేవం, సామర్లకోట మండలంలో వేట్లపాలెం, మేడపాడు పెద్ద బ్రహ్మ దేవం హుస్సేన్ పురం వెంకట కృష్ణరాయపురం మాధవపట్నం, పి. వేమవరం గ్రామాలను గుర్తించి, ప్రత్యేక భద్రత చేపట్టినట్లు తెలిపారు. ప్రశాంతి ఎన్నికల నిర్వహణకు సహకరించాలన్నారు.

ఎన్నికల పోలింగ్ సరళి పరిశీలనకు పటిష్టమైన నిఘా విభాగ ఏర్పాటు

- జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి జె.నివాస్

కాకినాడ,మేజర్న్యూస్: ఎన్నికల పోలింగ్ సరళిని పరిశీలించేందుకు పటిష్టమైన నిఘా విభాగాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి జె.నివాస్ అన్నారు.ఆదివారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్‌ను జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి జె.నివాస్.. అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో సాధారణ ఎన్నికల ప్రక్రియను జిల్లాస్థాయిలో ఏర్పాటుచేసిన కంట్రోల్ రూమ్ నుంచే పర్యవేక్షించడం జరుగుతుందన్నారు. సాధారణ ఎన్నికల పోలింగ్ ఈనెల 13వ తేదీ సోమవారం ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు జరగనుండడంతో మాక్ పోల్, ప్రతి రెండు గంటలకు పోలింగ్ శాతం, ఇతర రిపోర్టులను ప్రత్యేక దృష్టి పెట్టి సిద్ధం చేయాలన్నారు. ఆయా నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులును సమన్వయం చేసుకొని సకాలంలో సమాచారాన్ని సేకరించాలన్నారు. నిరంతరం వెబ్ కాస్టింగ్ విధానం ద్వారా ఆయా పోలింగ్ కేంద్రాల్లో జరుగుతున్న పోలింగ్ సరళిని పరిశీలించాలన్నారు. ఏదైనా పోలింగ్ కేంద్రంలో సమస్య తలెత్తితే వెంటనే గుర్తించి కంట్రోల్ రూమ్ అధికారుల దృష్టికి తీసుకురావాలని ఆయన తెలిపారు. పరిశీలనలో కలెక్టర్ వెంట జిల్లా రెవెన్యూ అధికారి డా.డి.తిప్పే నాయక్, డీపీవో కె.భారతి సౌజన్య, సీపీవో పీ.త్రినాథ్, కుడా వీసీ కృష్ణ మూర్తి, డీఆర్డీఏ పీడీ కె.శ్రీరమణి, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఓటర్లు తమ అమూల్యమైన ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలి

-రిటర్నింగ్ అధికారి, సబ్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాత్సవ

కొవ్వూరు, మేజర్ న్యూస్ : సాధారణ ఎన్నికలలో భాగంగా ఈనెల 13వ తేదీన నిర్వహించే పోలింగ్ రోజు ఓటర్లు తమ అమూల్యమైన ఓటు హక్కుని తప్పనిసరిగా వినియోగించు కోవాలని కొవ్వూరు (ఎస్సీ) అసెంబ్లీ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి, సబ్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాత్సవ పిలుపునిచ్చారు. ఆదివారం కొవ్వూరు (ఎస్సీ) అసెంబ్లీ నియోజకవర్గంకు సంబంధించి శ్రీ మావులేటి సోమరాజు సంస్కృతం హై స్కూల్ లో కొవ్వూరు లో ఏర్పాటు చేసిన పోలింగ్ సామాగ్రి పంపిణీ కేంద్రంలో పోలింగ్ సిబ్బందికి పోలింగ్ మెటీరియల్ పంపిణీ చేసి బస్సుల్లో ఆయా కేంద్రాలకు పంపించడాన్ని వ్యక్తిగతంగా పర్యవేక్షణ చేశారు. ఈ సందర్భంగా రిటర్నింగ్ అధికారి అశుతోష్ శ్రీవాత్సవ మాట్లాడుతూ పోలింగ్ నకు సంబంధించి ఈవీఎం యంత్రాలు, వివి పాట్ , పోలింగ్ ప్లాట్ ఫామ్ తదితర సామాగ్రి అందిస్తున్నామన్నామని తెలిపారు. ఆమేరకు సామాగ్రికి చెందిన చెక్ లిస్ట్ కూడా ఇస్తున్నామన్నారు. చెక్ లిస్ట్ లో తెలియజేసిన అంశాలన్నీ వాటిలో ఉన్నాయో, లేదో అని పోలింగ్ సిబ్బంది తప్పనిసరిగా సరి చూసుకోవాలని తెలియ చేయడం జరిగిందనీ పేర్కొన్నారు. సామాగ్రి తీసుకున్న అనంతరం పోలింగ్ సిబ్బంది పీఓ, ఏపీవో, ఇతర పోలింగ్ సిబ్బంది అందరూ తమకు కేటాయించిన బస్సులలో పోలింగ్ స్టేషన్ కు వెళ్లాలన్నారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రం వద్ద పోలింగ్ సిబ్బంది కి భోజన సదుపాయాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పోలింగ్ సిబ్బంది వారికి కేటాయించిన పోలింగ్ స్టేషన్ లో రాత్రికి బస చేసి, 13వ తేదీ సోమవారం ఉదయం 5.30 గంటలకు ఎన్నికల ఏజెంట్ల సమక్షంలో మాక్ పోలింగ్ తప్పనిసరిగా నిర్వహించాలని స్పష్టం చేశారు. అనంతరం ఉ.7 గంటలకు సార్వత్రిక ఎన్నికల పోలింగ్ పక్రియ ప్రారంభించాలన్నారు. సమస్యాత్మక పోలింగ్ స్టేషన్ల వద్ద పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేశామన్నారు.కొవ్వూరు(ఎస్సీ) అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో 101 లోకేషన్ల లో 176 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ పోలింగ్ కేంద్రాల్లో 1,84,136 మంది ఓటర్లు ఉండగా ఇందులో పురుషులు.. 89,743, మహిళలు..94,388,ట్రాన్స్ జెండర్స్.. 05 వీరందరు తమ ఓటు హక్కునువినియోగించుకోనున్నాట్లు తెలిపారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు కల్పించామన్నారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో వెబ్ ఫాస్టింగ్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పోలింగ్ రోజున ఎటువంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా మైక్రో అబ్జర్వర్లో, పోలీసు భద్రత సిబ్బంది ని సమస్యత్మక పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు.పోలింగ్ రోజున కొవ్వూరు ఎస్సీ నియోజకవర్గం లో పి వోలు 203 మంది,ఏ పి ఓ లు 198 మంది, ఇతర సిబ్బంది 759 మందిని నియమించామన్నారు. 17 మంది సెక్టార్ల అధికారులు 17 మంది అధికారులు, 39 మంది మైక్రో అబ్జర్వర్లను నియమించడం జరిగిందని తెలియజేశా రు. పోలింగ్ సామాగ్రి పంపిణీ ప్రక్రియ సాధారణ ఎన్నికల పరిశీలకులు పరిశీలకులు కమల్ కాంత్ సరోచ్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగిందని తెలిపారు.

సాధారణ ఎన్నికల నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లు

- కాకినాడ జిల్లాలో 16.34 లక్షల ఓటర్లకు 1640 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు
- 331 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో సీఆర్పీఎఫ్ బలగాలతో కట్టుదిట్టమైన భద్రత
-డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లో ఈవీఎంలు ఇతర పోలింగ్ సామాగ్రి పంపిణీని పరిశీలించిన జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి జె.నివాస్

కాకినాడ/జగ్గంపేట/తుని, మేజర్ న్యూస్ : కాకినాడ జిల్లాలో సాధారణ ఎన్నికల పోలింగ్ ప్రక్రియను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని, ఓటు హక్కు కలిగిన ప్రతిఒక్కరూ తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టరు, జిల్లా ఎన్నికల అధికారి జె.నివాస్ పిలుపునిచ్చారు.

సాధారణ ఎన్నికలు–2024 నిర్వహణలో భాగంగా ఆదివారం ఆయా నియోజకవర్గ స్థాయిలో జరుగుతున్న డిస్ట్రిబ్యూషన్ సెంటర్లో ఈవీఎంలు ఇతర పోలింగ్ సామాగ్రి పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ జె.నివాస్ పరిశీలించారు. ఈవీఎం, సిబ్బంది తరలింపు కొసం సిద్ధం చేసిన బస్సులు, రూట్ మ్యాప్, భోజనం ఇతర వసతుల ఏర్పాట్లను ఆయా నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. తొలుత ఆయన కాకినాడ రూరల్ నియోజకవర్గానికి సంబంధించి అచ్చంపేట ఆదికవి నన్నయ్య యూనివర్సిటీ క్యాంపస్ లో జరుగుతున్న డిస్ట్రిబ్యూషన్ సెంటర్లో పోలింగ్ సామాగ్రి పంపిణీ విధానాన్ని పరిశీలించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం జగ్గంపేట నియోజకవర్గం సంబంధించి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటుచేసినడిస్ట్రిబ్యూషన్‌కేంద్రాన్ని,తుని నియోజక వర్గానికి సంబంధించి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటుచేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని అధికారులతో కలిసి పరిశీలించారు. పోలింగ్ సిబ్బందితో మాట్లాడి ఏర్పాట్ల, పోలింగ్ సామాగ్రి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి జె.నివాస్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య పరిపుష్టికి ఓటే ఆయుధమని, మే 13న ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ఓటు హక్కు కలిగిన ప్రతి పౌరుడు భాగస్వామ్యం కావాలని ఆయన కోరారు. కాకినాడ జిల్లాలో 16,34,122 మంది ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకునేందుకు 1,640 పోలింగ్ కేంద్రాలు ఏర్పాట్లు చేసామన్నారు. అదేవిధంగా 331 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో ఎటువంటి సంఘటనలు చోటు చేసుకోకుండా సీఆర్పీఎఫ్ బలగాలతో కట్టుదిట్టమైన భద్రత కల్పించామన్నారు. అదేవిధంగా 70 శాతం పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేశామన్నారు. జిల్లావ్యాప్తంగా ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో పోలింగ్ ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించేందుకు 1,968 మంది పీవోలు, 1,968మంది ఏపీవోలు, 7,872మంది ఓపీవోలు, 397 మంది మైక్రో అబ్జర్వర్లను నియమించడం జరిగిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్లో పోలింగ్ సామాగ్రి పంపిణీ సజావుగా జరిగిందన్నారు. పోలింగ్ సిబ్బందిని పోలింగ్ కేంద్రాలకు తరలించేందుకు అవసరమైన వాహనాలను సిద్ధం చేశామన్నారు. పోలింగ్ ప్రక్రియను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పోలింగ్ సిబ్బందికి సమగ్రంగా శిక్షణ ఇచ్చామని, ఎటువంటి తొట్రుపాటుకు లోను కాకుండా సమర్థవంతంగా పోలింగ్ ప్రక్రియను నిర్వహించాలని పోలింగ్ సిబ్బందికి సూచించారు. ఎటువంటి సమస్య తలెత్తినా సంబంధింత సెక్టార్, రిటర్నింగ్ అధికారులకు వెంటనే సమాచారం అందించాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో ఓటింగ్ ప్రక్రియకు అనువుగా అన్ని ఏర్పాట్లు చేసామని సిబ్బందికి అవసరమైన భోజనం, తాగునీరు, ఇతర సదుపాయాలు కల్పించామన్నారు. ఎన్నికల నిర్వహణలో ఉద్యోగులు అత్యంత కీలకమైన బాధ్యతలు నిర్వర్తిస్తున్నారని కాకినాడ జిల్లాలో పోలింగ్ ప్రక్రియలో భాగస్వామ్యం అవుతున్న సిబ్బంది అందరికీ జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియజేశారు. పోలింగ్ ప్రక్రియ అంతా విజయవంతంగా పూర్తి చేసి, కాకినాడ జేఎన్టీయూలో ఏర్పాటు చేసిన రిసెప్షన్ సెంటర్ కు చేరుకోవాలని ఆయన తెలిపారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట శిక్షణ కలెక్టర్ హెచ్ఎస్ భావాన, కాకినాడ రూరల్ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి ఇట్ల కిషోర్, జగ్గంపేట నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి ఎం.శ్రీనివాస రావు, తుని నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి రామలక్ష్మి ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సార్వత్రిక సమరానికి సర్వం సిద్ధం

-248 పోలింగ్ కేంద్రాల ఏర్పాటు
-57 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు
-75 బస్సులు ఏర్పాటు

గోపాలపురం,మేజర్ న్యూస్ : సార్వత్రిక సమ రానికి సర్వం సిద్ధమైంది. గోపాల పురం నియో జకవర్గం లోని నాలుగు మండ లాల్లో ఎన్నికల నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు చేసినట్లు గోపాలపురం నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి కె.శివ జ్యోతి తెలిపారు. ఉదయం 7గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఓటర్లు తమ ఓటు హక్కునుస్వేచ్ఛగా వినియోగించు కోవచ్చని ఎన్నికల అధికారి పేర్కొన్నారు. ఎక్కడ ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా భద్రత ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. 57 సమస్యాత్మక గుర్తించినట్లుఆమె తెలిపారు. సమస్యత్మక పోలింగ్ కేంద్రాల్లో మరింత అట్టుదిట్టమైన చర్యలు చేపట్టామని పేర్కొన్నారు. సమస్యాత్మక కేంద్రాలు వెబ్ కాస్టింగ్ ద్వారా ఎన్నికల వీక్షించనున్నట్లు చెప్ప